విషయము నం. 143 :



రి.క.నెం.2285/91-జి3.

విషయము :- నగరాభివృద్ధి సంస్థ - విశాఖపట్నం - సర్వే నెం.7/2 మద్దిలపాలెం గ్రామం నందు లేఅవుట్ క్రమబద్ధీకరణము - ఎల్.పి.నెం.2/92 - ఖరారు నిమిత్తం - కోరడమైనది.

:: - ::

ఎజెండా నోటు :

కమీషనరు, నగరపాలక సంస్థ, విశాఖపట్నం వారు శ్రీమతి ఎస్. విజయ కుమారికి చెందిన గృహ నిర్మాణ ప్లానులను అనగా సర్వే నెం.7/2 మద్దిల-పాలెం గ్రామము నందు సెల్లార్, గ్రౌండు మరియు రెండు అంతస్తుల నిర్మాణమునకు పెట్టుకున్న బిల్డింగు ప్లానులను నగరాభివృద్ధి సంస్థ అనుమతి కొరకు పంపి యున్నారు.

సదరు ప్రతిపాదనలు పరిశీలించగా, పైన పేర్కొన్న స్థలము అనధికార లేఅవుట్ నందు గలిగి యుండుట వలన నగరపాలక సంస్థ కమీషనరు వారిని సర్వే నెం.7/2 మద్దిలపాలెం గ్రామము యొక్క మొత్తం ప్రతిపాదనలు అనగా లేఅవుట్ క్రమ బద్ధీకరణకై పంపించవలసినదిగా కోరడమైనది. మరియు పైన చెప్పిన భూమి నగరాభివృద్ధి సంస్థ భూ అధిగ్రహణ పరిధిలో యున్నట్లు కనుగొనడమైనది.

పైన తెల్పిన సర్వే నెం.7/2 మద్దిలపాలెం యొక్క భూములన్నియూ గృహ నిర్మాణ కట్టడములతో నిండి యున్నట్లునూ, మరియు నగరపాలక సంస్థ వారు, రోడ్లు, కాలువలు, వీధి దీపములు వేసియున్నట్లు కనుగొనడమైనది.

డ్రాఫ్టు నోటిఫికేషన్ తే/31-10-1980దీన ఆంధ్ర ప్రదేశ్ రాజపత్రము ద్వారా వెలువడినది. మరియు కోర్టు చిక్కుల లలో పై చెప్పిన డ్రాఫ్టు నోటిఫికేషన్ కాల పరిమితి రద్దు కాబడినది. కావున భూ అధిగ్రహణము నుండి తొలగించుటకు గాను అనుమతి తీసుకొనడము జరిగినది.

మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు వారియొక్క లేఖ నెం.3216/ఎం.2/91-2,ఎం.ఎ.,తే/18-01-1992దీ ద్వారా పైన తెల్పిన ధరఖాస్తు దారియొక్క

దయచేసి త్రిప్పిచూడుడు...2/-

:: 2 ::

అనధికార లేఔట్‌ను అనుమతించవలసినదిగా కోరుచూ, ఈ దిగువ పొందుపరచిన షరతులను విధించి యున్నారు.

1. బిల్డింగు ప్లానులు అనుమతి కొరకై నగరపాలక సంస్థకు దరఖాస్తులు పెట్టుకొనునపుడు ఖాళీ స్థలములో 10 శాతం రుసుము కట్టవలసినదిగాను,
2. అభివృద్ధి రుసుములు చెల్లించుటకుగాను,
3. బెటర్‌మెంటు ఛార్జీలు నగరపాలక సంస్థకు చెల్లించవలసినదిగాను, (రోడ్లు, కాలువలు, మంచినీటి సదుపాయము కల్పించుటకుగాను).
4. దస్తావేజులు, అర్బన్ లాండ్ సీలింగు క్లియరెన్సు, ప్లాట్ల కొలతలు మొ॥నవి పరిశీలించవలసినదిగాను కోరియున్నారు.

పైన తెలిపిన ప్రతిపాదనలు నగరాభివృద్ధి సంస్థ బోర్డు యొక్క అనుమతిని తీసికొనవలసినదిగను ఆజ్ఞ జారీచేసియున్నారు.

పైన తెలిపిన సంబంధిత లేఔట్ రెగ్యులరైజేషను యొక్క వివరములు ఈ దిగువ పొందుపరచడమైనది.

| | | | | | |
|---|---|---|---|---|---|
| | మొత్తం విస్తీర్ణం | : | ఎ. | 1-05 సెం. | |
| ఎ. | ప్లాట్ల విస్తీర్ణం | : | ఎ. | 0-99 సెం. | 94 శాతం |
| బి. | రోడ్ల విస్తీర్ణం | : | ఎ. | 0-06 సెం. | 6 శాతం |
| సి. | ఖాళీ స్థలం. | : | | - | - |
| | మొత్తం. | : | ఎ. | 1-05 సెం. | 100 శాతం |

ప్రభుత్వం వారియొక్క ఆదేశము అనుసారము, సర్వే నెం.7/2 మద్దిలపాలెం గ్రామము నందు శ్రీమతి ఎస్.విజయకుమారి పెట్టుకొను లేఔట్ రెగ్యులరైజేషన్ ఎల.పి.నెం.2/92 ద్వారా నగరపాలక సంస్థ, విశాఖపట్నం వారు రిలీజు చేయుడమైనది.

కాబట్టి సదరు ప్రతిపాదనలను నగరాభివృద్ధి సంస్థ వారు ఆమోదం కోరడమైనది.

143. ఆమోదించి ఖరారు చేయడమైనది.